**శీతల వాయువు చర్మం చిల్లులు పడేలా 'ఝూ'మని వీస్తోంది. ఆ సముద్రపు అలలకి అలుపు లేనట్లుగా ఇంకా ఆడుకుంటూనే ఉన్నాయి. కెరటాలు తనివి తీరా తీరాన్ని స్పర్శించలేక వచ్చిన క్షణానే వెనక్కి మరలి పోతున్నాయి.**

ఇంకా తెల తెలవారడానికి మరో గంట సేపు పట్టొచ్చు. అక్కడి నుండి చూస్తే సముద్రం ఆకాశం ఒకేలా ఉండి కలిసి పోయినట్లుగా అగుపిస్తోంది. ఆ సముద్రపు ఒడ్డునే ఉన్న జాలర్ల తాళపూడిగూడెం ఇంకా నిద్ర ముసుగులోనే ఉంది.

కోళ్ళింకా కూయనే లేదు. కూర్మాడికి కునుకొగ్గేసినట్టుంది. ముసుగు తన్నిన దుప్పటి తీయబోయి, చేరువగా పడుకొని వున్న పెళ్ళాం ముఖాన్ని చూసాడు. చంద్ర బింబంలా ముద్దొస్తోంది. దగ్గరగా కళ్ళు పెట్టి చూసాడు కూర్మాడు. తన దుప్పటి తీసి ఆమె ఒళ్ళంతా జాగ్రత్తగా కప్పాడు.

తరువాత పాకలోంచి పైకొచ్చి ఆకాశం వంక చూసాడు. పంచె బిగించి, గళ్ళ లాల్చీ తొడుక్కొని తలకి పాగా చుట్టాడు. మూలన పడి వున్న వలను, బుట్టను పట్టుకొని తలుపు దగ్గరగా చేరవేసి పైకొచ్చాడు.

"ఒరే సింగన్నా, రామిగా... రండి రా తెల్లారిపోతంది" అంటూ పక్క గూడు తలుపు తట్టేడు కూర్మాడు.

"సలేత్తందోరి కాసేపు పోని" లోపలి నుండి కంఠం వినిపించింది.

"అనాగే పడుకో మా సెల్లిలు తెగిసి నాలుగొద్దిసేత్తే..." తలుపు దగ్గర నిలబడి పెద్దగొంతుకతోనే అరిచాడు కూర్మాడు.

"వచ్చినపుడు దీపం బుడ్డీ అట్టుకురండి... మర్చిపోకురో రామిగా" అంటూ మరో కేకేసి కూర్మాడు ఒడ్డు దాటి తీరం చేరుకున్నాడు.

పాకలో పడుకున్న పశువుల మందలా ఉన్నాయక్కడి పడవలు. ఇసుకలో పాతిన కొయ్యలకి చేంతాళ్ళతో కట్టబడి ఉన్నాయవి. ఒక పడవ పక్కన మరో పడవ ఉండి డెబ్బై పడవల దాకా ఉంటాయి. తాళపూడి గూడెం జాలర్లకి ఆ పడవలే దేవతలు. వాటి మీద పొద్దుటనగా పోయి పచ్చ చేపల్ని బట్టి పొద్దుగూకే లోగా ఇళ్ళు చేరుకుంటారు. మగాడి లాగే ఆడాళ్ళు కూడా కష్టపడతారు. ఇంటి దగ్గర పిల్లలు ఇష్టమయితే



# తుఫాను వెలిసింది

## బమ్మిడి జగదీశ్వర రావు

పొరుగూరు బడికెళ్తారు. లేదంటే ఇరుగూపొరుగుతో ఆడుకొని గిల్లి కజ్జాలు తెచ్చి పెట్టుకుంటారు. పడవ దిగిన వెంటనే ఆ పిల్లలు ఫిర్యాదులు చేస్తారు. చేపలు పడి మనసు బాగుంటే ముద్దులాడుతారు- అలా గాని కాకపోతే వాళ్ల



వీపులు చీరేస్తారు ఆ తలిదండ్రులు.

కూర్మాడు పడవల్ని మామూలుగా దాటేసి తీరాన్నే నిలుచున్నాడు. అతని కళ్ళలో గంగమ్మ తల్లి. మనస్సులోనే నమస్కారం చేసాడు. ఒక కెరటం అతని పాదాల్ని కడిగేసింది. తీరం దాటి మళ్ళీ ఇవతలకి వచ్చి గూడెం దిశ వేపుగా చూసాడు. ఎవరూ వస్తున్న జాడ కనిపించలేదు. ఇంకా రాకపోయి నందుకు పైకే తిట్టుకున్నాడు.

కూర్మాడు తన పడవను సమీపించాడు. కొయ్యకు కలిపి కట్టబడిన త్రాడు విప్పేడు. పడవ ఓ చివర పట్టుకొని సులువుగా లాగాడు. ఇన్నాళ్ళంత భారం అనిపించలేదు. ఆశ్చర్యం వేసింది. పడవ వేపు పూర్తిగా చూడకుండానే మరికొంచెం ముందుకు జరిపాడు. పడవ అతిసులువుగా జరుగుతోంది. అంతలోనే నీట మునుగుతున్నట్లనిపించి తృళ్ళి పడ్డాడు కూర్మాడు.

అప్పుడు పడవ వేపు చూపు సారించాడు. ఆ మసక వెలుతురులో పడవ రెండు భాగాలయినట్లు అస్పష్టంగా కనిపిస్తోంది. గుండె ఆగినంత పనయింది కూర్మాడికి. 'ఓరి దేవుడో' అసంకల్పితంగా ఆర్తిగా మాట వచ్చింది. తన చేతులతో పడవ చెక్కలను తడిమి చూసాడు. అనుమానం లేదు.

అదే సమయాన సంగన్న వాడి వెనకాలే రామిగాడు వచ్చారు. ఇద్దరి చేతుల్లో రెండు లాంతర్లు ఉన్నాయి.

"ఒరే కూర్మాడా ఏటి సేత్తున్నావు" అంటూనే ఇద్దరూ కూర్మాడిని సమీపిస్తూ పడవలను చూసారు. కూర్మాడి పడవే కాదు ఆస్తి పడవలు రెండు ముక్కలుగా కోసేసి ఉన్నాయి.

వారి ముగ్గురి నోళ్ళూ పెగల లేదు. మాటలు రాని మూగ వాళ్ళయి పోయారు. భూమి ఆకాశం తలక్రిందు లయిపోయినట్లనిపిస్తోంది.

కాళ్లను తాకిన నీళ్ళు కాల సర్పమై కాటు వేసినట్లుగా కళ్ళు తిరిగి గుండెలు నీటులు వారిపోతున్నాయి. ఎన్నో క్షణాల నిశ్శబ్దం.

అనంతరం రామిగాడు లాంతరు వెలుగులో మరోసారి పడవల్ని పరిశీలించాడు. నిజమే! కలకాదు కదా! అంటూ తన చర్మాన్ని తానే గిల్లుకున్నాడు.

ఇంతలో గూడెం నిద్ర వదలి ఒళ్ళు విరుచుకుంటోందేమో జాలర్లు లేగిసినట్లున్నారు. కుప్ప కూలిపోయిన కూర్మాడు, సింగన్న, రామిగాడు అక్కడే లాంతర్లు వదిలి కేకలతో గూడెంకు పరిగెత్తారు.

"మ.... మన... పడవల్ని కోసేసిన్రు."

"అవును. మద్దికి రెండు ముక్కల్లాగ కోసేసి న్రోరి నాయనలారా"

"సూసేసరికే ఎవడో మన బతుకుల్ని నరికిండ్రు!"

ఆయాస పడిపోతూ చెప్పారు ముగ్గురూ. మళ్ళీ ఆ ముగ్గురూ పడవల దగ్గరకు పరుగు తీసారు. వాళ్ళ వెనుకే గూడెం మిగతా జాలర్లంతా పరుగు తీసారు. చిన్నా పెద్దా, ముసలీ ముతకా, ఆడా మగా అందరూ అక్కడికి చేరుకున్నారు.

అప్పుడే తెల తెలవారు తూండడంతో ఆ పల్చని వెలుగులో కోసేసిన పడవ ముక్కలను చూసి విలవిల్లాడి పోయారు.

"ఓలమ్మో.... మా బతుకులు బుగ్గి సేసేసిన్రు.... మా బతుకులు కాల్చేసిన్రు.... మే మెవళకి ఏమపకారం తలపెట్టినామని? ఓరి దేవుడో నువ్వు ఏటిసేస్తున్నావయ్యా? కళ్ళు లేవా?... నీ కళ్ళు గప్పి ఏ నా కొడుకులు దొంగ బాడుకావులు... ఆల్బిమ్మలు బడిపోను... ఆళ బుర్రలు బద్దలయిపోను... ఎంత పని సేసారు...."

శోకం సంద్రమే అయింది. వారి తిట్లు తూటాలే అయ్యాయి. వాళ్ళంతా శాపనార్థాలే పెట్టారు. నోళ్ళు పీకి పోయాయి. గుండెలవిసి పోయాయి. కన్నీళ్ళింకి పోయాయి. వాళ్ళ రోదనలు మధ్యాహ్నం వేళకు మసి బారిపోయినా గుండెలు మండుతూనే ఉన్నాయి. కళ్ళు చింతనిప్పులయే ఉన్నాయి.

ఆ రోజు గూడెమంతా కలసి పిల్లా పిచ్చుకని లేకుండా అంతా ఆకలితో అలమటించారు.

అలపొద్దేళకి పొరుగూరి నుండి ప్రెసిడెంటు, విలేజ్ డెవలప్మెంటు ఆఫీసరు ఇంకా పెద్దలంతా వచ్చి పరామర్శించారు. తమ సానుభూతిని పత్రికల ద్వారా రేడియోల ద్వారా తెలియ జేసారు. గ్లిజరిన్ లేకుండానే రెండు కన్నీటి చుక్కలు రాల్చి 'ప్రభుత్వాన్ని అర్థిద్దాం' అంటూ పోపోయారు.

"ఎవడు చెసాడో ఆడు కూడుకీ గుడ్డకీ దూరమైపోడూ బాబూ" అంది ఓ ముసలమ్మ వారికి వినపడేటట్లుగ.

"ఎందుకు తిడతావ్! ఎవడో కావాలని మీ గూడెవాళ్ళే చేసిన పని ఇది. ఎక్కడి నుండి ఎవడో వచ్చి ఆ పని చేస్తే వాడి కేమిటి లాభం?" ప్రెసిడెంటు అడుగులు వెయ్యడం ఆపి అన్నాడు.

"లాభం... హుం... మా పొట్ట కొట్టడం పల్ల

ఆళ్ళకేం లాభం లేదు. కాపోతే మా గూడెపోళ్ళు సేసారంతే నమ్మను. ఎవడి కడుపు మీద ఆడే కాల్చుకుంటాడా? అన్ని పడవలూ కోసేసిన్రుగదా" జవాబిచ్చాడు కూర్మాడు.

"అదే మీ తెలివితక్కువ తనం. కాపోతే ఏంటి? ఒక పగవాడింటికి నిప్పు పెట్టాలంటే మొత్తం వీధే తగుల బెట్టాలన్నట్టు ఒకడి పడవే కోస్తే అనుమాన మొస్తుందని అంతమందివీ కోసేసుంటారు. అందులో ఆ కోసినోడిది కూడా ఉండొచ్చు" మధ్యలో అందుకున్నాడు విలేజసిస్టెంట్.

"ఏటి బావు మాకేటి అర్దం కాడంలేదు" ఓ ముసలి తాత పైకే అనేసాడు.

"ఇప్పుడు ఏది కారణ మన్నది కాదు ప్రశ్న! వెంటనే ప్రభుత్వానికో అభ్యర్థన పత్రం పంపించాలి. వలుంటే కొంత డబ్బన్నా ఖర్చు పెట్టి తొందరగా మర పడవల్ని తెప్పించు కోవాలి" విలేజ్ డవలప్‌మెంటాఫీసర్ బుచ్చి రామయ్య అన్నాడు.

కొంత సేపటికి ఆ అతిరథ మహారథులంతా వెళ్ళిపోయారు. నేలకు కూలబడి పోయిన సైనికుల్లా ఆ జాలర్లంతా చలనం కోల్పోయినట్లయి పోయారు.

"రేపటి నుండి తాము ఏం చేయాలి? ఎలా బ్రతకాలి?" అంతే ఆ ఆలోచనతో భవిష్యత్ అంధకారమే ననిపిస్తుంటే– ఇళ్ళు కాలిపోయిన బాధితుల్లా సముద్రపొడ్డునే జాగరాలు చేసారు.

తెల్లవారింది. ఆకలి ఆకాశమంత ఎత్తుకెదిగిపోయి వారి పొట్టల్లో ఒదిగి పోయింది. పసి పిల్లలు తట్టుకోలేక పోయారు. ఏడ్పులూ గోలా ఒకటే రద్ధాంతం చేసేస్తుంటే చిటపట లాడుతూ రెండు దెబ్బలు వేసి, చివరికి విసిగి అన్నం వండారు ఆ ఆడాళ్ళు.

"ఎవరు చేసిన పనిది?" అని ఆలోచిస్తూనే ఉన్నారు మరి కొందరు.

## తుఫాన్ వెలిసింది

కూర్మాడు, సింగన్నా రామిగాడులతో పాటు మరో అయిదారుగురు కలసి పొరుగూరులో ఉన్న పంచాయితీ ఆఫీసు దగ్గరకు వెళ్ళారు. సూర్యుడు నడినెత్తిన ఎక్కుతున్నాడనగా ప్రెసిడెంటు, విలేజసిస్టెంటు, ఎగ్జిక్యూటీవ్ అంతా నవ్వుకుంటూ వస్తున్నారు.

అక్కడే చెట్టు నీడన కూర్చున్న జాలర్లంతా గౌరవప్రదమైన భక్తి భావంతో లేచి నిలుచున్నారు.

"దండాలండీ" అంతా నమస్కారం చేసారు.

"నమస్కారం..." అంటూ క్షణమైనా ఆగక ఆఫీసు గదుల్లోకి దూరారు. ఏదో చెప్పాలనుకున్న వాళ్ళంతా చల్లబడి పోయారు. పైకి మరల వస్తే చెపుదామని నిరీక్షిస్తూనేఉన్నారు.

సమయం మధ్యాహ్నం ఒంటి గంట దాటింది.

ఇంతలో ప్యూన్ బయటకు వస్తుంటె నమస్కారాలు చేస్తూ వాడి చుట్టు ముట్టారు కూర్మాడి బృందం. ఆఫీసరు ఠీవులో ముఖం పెట్టి 'ఏంటీ' ఛీదరంగా అన్నడా ప్యూన్.'

'మరి ప్రెసిడెంటు బావు...' రామిగాడన్నాడు.

"కలవాలా" అడిగాడు ప్యూన్.

అవునన్నట్టు తల ఊపారంతా.

"ఇప్పుడు కుదర్దు. ఇది భోజనాల టైమ్. లంచవర్ తెలుసునా. ఏలాపాలా లేదేటి. సాయంత్రం నాలుగ్గంటలకయితే ఖాళీగా ఉంటారు" చెప్పి వెళ్ళిపోయాడు ప్యూన్.

"ఆకలేస్తుంది. మరేటి గూడేనికి ఎళ్దాం? సోడా తాగుదాం రండి." కూర్మాడి మాటతో అంతా అక్కడినుండి కదిలి రోడ్డు వారగా ఉన్న బడ్డీకొట్టు దగ్గరకు చేరుకున్నారు.

మనిషి ఒక్కో సోడా, రెండేసి అరటి పళ్ళు తిని ఆకలి తీరిపోయినట్టుగా త్రేన్చారు. మళ్ళీ అక్కడినుండి పంచాయితీ ఆఫీసు దగ్గరకు చేరుకొని చెట్టు నీడన కూర్చు...

"ఒరే సింగా, ఆ బావులన్నట్టు మన పడవల్ని మనూరోల్లు కొయ్యరుగానీ నాదొక అనుమానం..." అంటూ విషయం కదిపి ఆగిపోయాడు రామిగాడు.

"ఏటి అనుమానం... కూర్మాడు అడిగేడు,

"మన పొరుగూరు లంక పేటలోని ఇళ్ళు రెండు దపాలు తగలబడిపోయినాయికదా..." చెప్ప బోయాడు రామిగాడు.

"అవును. అయితే ఏం" ఆతృతగా అడిగాడు సింగన్న.

"ఆ రెండు దపాలూ తగలడిపోయినప్పుడు ఎవరు సేసారంతే ఎవరు సేసారంటూ అంతా అనుకున్నారు. అప్పుడు మనూరోళ్ళమే పడక, అగ్గి ఎట్టేసామని కూడా అన్నారు. అదెవుడు సేసినాడో గాని మనమీదే అనుమానంతో ఇప్పుడు పడవలు..." రామిగాడి మాట పుర్తి కాలేదు.

"సేసె వల్లకో అదేం మాట... అంత నీఛానికి ఎవడూ ఒడిగట్టికోడు. ఆళ్ళూ మనలాగ కష్టపడి బతికినోళ్ళే" ఓ ముసలి తాత అన్నాడు.

"అదికాదు... అప్పుడు ఇల్లు తగలడిపోతే మనమే తగలెట్టేసామనీ అన్నారు. లేదు. ఎవుడో సెడుపు పెట్టేసాడనీ అన్నారు. సివరకి పట్నం పెద్దలెవరో సముద్ర పొడ్డున ఒటేలు కట్టడానికి ఇల్లు పీకించడానికి ఆ నాటక మాడినారని తెలిసింది కదా. అది లోక మెరిగిన సత్తెం" అన్నాడు కూర్మాడు.

"నిజమే. ఛ అది లంకపేటోళ్ళ పనికాదు. ఈసారి మనమీద కూడా ఎవడో లాభమాసించే చేసుంతారు" సింగన్న అన్నాడు.

"ఏటో భగవంతుడికే ఎరిక" మరో నడి వయస్కుడు అన్నాడు.

అలా వారి మాటలమధ్య కాలం కరిగిపోయింది. సాయంత్రము కావస్తుందనగా పెద్దలూ, అధికార్లూ ఆఫీసులోనుండి పైకి వచ్చారు. కూర్మాడి బృందం లేచి వారి వేపుగా చేతులు నలుపుకుంటూ వెళ్ళి నిలపడ్డారు.

"రేపు రండి" అనేసి అధికారదర్పంతో వెళ్ళి పోయారు ఆ పెత్తందార్లు. నిరాశతో కాళ్ళీడ్చు కుంటూ జాలరిపేట చేరుకున్నారు జాలర్లు. "లమ్డి కొడుకులు ఇంతదాక ఉంచి పొమ్మన్నారు" పైకే తిట్టేసాడు రామిగాడు.

అలా పది రోజులుగా తిరుగుతూనే ఉన్నారు. ఇళ్ళలోని సరుకుఅంతా అయిపోయింది. మరో వారంలో గిన్నీ ముంతా అమ్మితేకాని కడుపు నిండని పరిస్థితులు అలముకున్నాయి. పడవలు లేకపోవటముతో చెయ్యి కాల్చుకున్నట్లయింది. కొందరు కూలి పనులకి పొరుగూరు పయనమయ్యారు.

"ఎప్పుడొస్తాయి" ఆగలేక అడిగేసాడు కూర్మాడు ప్రెసిడెంటుని.

### శ్రీ బమ్మిడి జగదీశ్వరరావు

'తుఫాన్ వెలిసింది' కథానిక రచయిత శ్రీ బ మ్మిడి జగదీశ్వరరావు వయస్సు 24 సంవత్సరాలు. వీరు తనను పరిచయం చేసుకుంటూ-

"నేను కలం పట్టి 8 ఏళ్లు అయినా అనుకున్నది సాధించలేకపోయానే అనే వ్యథ నణుచుకుని ప్రయత్నిస్తూనే వున్నాను. ఇప్పటి వరకు సంఖ్యకు మించి వ్రాసిన చిన్నా, పెద్దా ప్రచురణ, ప్రసారం కలిపి 27 కవితలు, 16 కథలు, ఓ నాటిక, కొన్ని జోక్సు, మరి కొన్ని వ్యాసాలు వెలుగు చూసాయి. ప్రముఖ పత్రికలలో మరికొన్ని కథలు రానున్నాయి. శ్రీశ్రీ, చెలబండరాజు నా అభిమానులు. వాస్తవికత, ప్రయోజనం రచనలంటే యిష్టం. నా ఆదర్శబాట అంధకారం అలముకున్నా అభ్యుదయం వేపు అడుగులు తడబడకుండానే వేస్తున్నాను.

వృత్తి విద్య మోటారు మెకానిక్, డిగ్రీ ప్రైవేటుగా చేస్తున్నాను.

నా మొదటి కథ 'బాలరంజని'లో రావడం, మొదటి బహుమతి కూడా ఆంధ్రపత్రిక ద్వారా రావడంతో పత్రికకి ఋణపడి ఉన్నాను. నన్ను ప్రోత్సహించే మిత్రులకు, బహుమతి నిచ్చి బాధ్యత పెంచిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక-టానా వారికి కృతజ్ఞతలు అంటున్నారు.

"మనిషో రొండొందల్లెక్క పట్టుకు రండి. డబ్బుతోనే పని. లేకపోతే పై ఆఫీసుల్లో ఫైళ్ళు కదలవు. మీ ఇష్టం. రొండందలు సూసుకుంటే సంవత్సరమైనా ఇంకా ఇదిగో ఇచ్చేస్తాం అదిగో ఇచ్చేస్తాం అంటారేగానీ, మన చేతికి రావు" చెప్పాడు ప్రెసిడెంటు.

"మీ ఇష్టం. లోకమంతా జరుగుతున్నదే. డబ్బు లేనిదే ఏ పనీ కాదు. తరువాతొచ్చి కాళ్ళవేళ్ళ పడితే మేమేం చెయ్యలేం" విలేజసిస్టెంటు అన్నాడు.

"ఇప్పుడంత డబ్బు ఎలా తేగలం" అన్నాడు సింగన్న.

"దానికి మేమేం చెపుతాం" వీడీవో అన్నాడు.

"ఎలాగో చేసి తెస్తాం" రామిగాడు అన్నాడు.

"చూడండి. అందరి డబ్బులు అయిందాక చూడొద్దు. ఎవరి దగ్గర ముందుంటే వాళ్లొక్కక్కల్లా తెచ్చి ఇచ్చేయండి. వారం రోజుల్లో చూడండి" చెప్పాడు విలేజసిస్టెంటు.

వస్తాం బావులూ అంటూ మరోసారి చేతులు జోడించి దండాలు పెట్టి తిరుగుముఖం పట్టారు.

"అంత డబ్బు వారంలో ఎలా సంపాదిస్తాం. ఒట్టప్పుడులాగ ఇప్పుడు పడవాలేదు. కష్టపడినా కూలి డబ్బులు ఆరోజు గెంజికే సరిపోతున్నాయి" అన్నాడు బాధగా కూర్మాడు.

"ఏదో అమ్మి! ఏదో చేసి ముందు డబ్బులు కడితే పడవలొచ్చాక తీర్చేసికోవచ్చు" రామిగాడన్నాడు.

జాలర్లంతా ఇళ్ళలో డబ్బులు కోసం ఏమి చేయాలా? అని మెదడు తీగలు తెగిపోయేలా ఆలోచిస్తున్నారు. గూడెమంతా ఒక్కలాటిదే. ఒకడికొకడు అప్పిచ్చేవాడెవడూ ఉండడు. ఉన్న ఒక్క కోమిటి బడ్డీవోడు అంతమందికీ ఎలా అప్పిస్తాడు. సామానులు తనకా పెట్టాలి. కొన చెవ్వులు. అడ్డుగమ్మలు... కడియాలు.. బేసర్లు... ఒకటేమిటి ఎవరి దగ్గరున్నవి వాళ్ళు పట్నం పోయి అమ్మేసి డబ్బులు జమచేయడానికి అల్లుకుల్లాలయి పోతున్నారు.

ఇక్కడ – ప్రెసిడెంటు, విలేజసిస్టెంటు, వీడీవో లెక్కలు వేసుకుంటున్నారు. డెబ్బై అయిదు మందికిస్తే పదిహేను వేల దాకావస్తాయి. అంటే ముగ్గురికి వాటాలు వేస్తే అయిదు వేలు చొప్పున వస్తాయి. అయిదువేలు చాలా చిన్న మొత్తంలా కనిపించింది వారికళ్ళకు. రేటు పెంచితే ఆలోచిస్తున్నారు.

"ఎవరు ముందిస్తే, ఎక్కువ ఇవ్వజూపితే వారికే ముందర ఇస్తామని చెపుదాం" వీడీవో అన్నాడు.

"అందరూ గొత్మితోక బెత్తుడుగాళ్ళే" అన్నాడు ప్రెసిడెంటు.

"ఈ సారికి అడ్జెస్టు అవుదాం. అయినా ఒట్టిపోయిన గేదె సూలుతో ఉన్నట్లుయింది. అందుకు మనం సంతోషించాలి. ఎందుకంటే అప్పుడు పడవలు పంపిణీ చేసినప్పుడు సాంఘిక సంక్షేమ మంత్రిదగ్గరుండి మరీ అంతా చూసుకున్నారు. మనకేమి ముట్టలేదు. అప్పుడు

## పాపం, చుంకీపాండే!

నటుడు చుంకీపాండే ఫైట్ సీనులలో కూడ డూప్ లేకుండా నటించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆశ. ఒకసారి పోలీస్‌వాలా షూటింగ్‌లో సోనమ్ తను క్రొత్తగా నేర్చుకున్న కరాటే కిక్ చుంకీకి రుచి చూపించేసరికి, సెట్స్ నుండి నేరుగా వచ్చి హాస్పిటల్లో పడ్డాడు. ఈ మధ్య తీరికగావున్న ఒక ఆదివారం సాయంత్రం చక్కగా, సరదాగా బొంబాయి వీధుల్లో చక్కర్లు కొడుతున్న చుంకీకి ఒక చిన్నది కనిపించింది. పాపం ఆమె కొరకరాని కొయ్య అని తెలీక వెంటబడితే చూసి చూసి ఆమె చుంకీని పొత్తి కడుపులో ఒక్క తన్ను తన్నింది. దాంతో చుంకీ మళ్లీ హాస్పిటల్లో చేరాల్సొచ్చింది.

ఎంతో బాధ పడిపోయాం. అది పూడ్చుకోవడానికే ప్లాన్ చేసి రాత్రికి రాత్రే రంపాలతో మనోళ్ళని, ముఠాని తెచ్చి కోయించేసాం. ఇప్పుడు ఆ జాలర్లంతా మన కాళ్ళ చుట్టూ కుక్కల్లా తిరుగుతున్నారు. మన ప్రయత్నం ఫలించింది...." గతాన్ని గుర్తు చేసాడు వీడీవో.

ఆ నిజం తెలియని జాలర్లంతా జానెడు పొట్టకోసం జాము రాత్రులూ కష్టపడుతున్నారు.

కాలం గడుస్తోంది.

చిల్లి గవ్వ వుంచుకోకుండా చెల్లుబడి అయిన ప్రతీది అమ్మేసో తనకాకు పెట్టో చాల మంది జాలర్లు డబ్బులు కట్టేస్తున్నారు.

కూర్మాడు భార్యతో కూలి చేయటానికి పొరుగూరు వెళ్ళిపోతున్నాడు. సింగన్న కూడా వెళ్ళిపోతున్నాడు. ఆ కూలి డబ్బులు కూటికీ, కూరకే కటీమిటీ అవుతున్నాయి. అమ్మోరికి మొక్కుకున్నారు. కోడి కోస్తామన్నారు. ఆడాళ్ళు చీరలు చూపిస్తామని మొక్కుకున్నారు.

రామిగాడు మాత్రం పాత పడవ నొకదానికి ఒడ్డునే కూర్చొని మరమ్మత్తు చేస్తున్నాడు. నాలుగయిదు రోజులుగా అదే పని చేస్తున్న రామిగాడ్ని అతడి భార్య పనికి మాలిన పని అని తిట్టిపోసింది. కాని చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లే అయింది. అతడు తన పనిని మాత్రం విరమించుకోలేదు. ఊరివాళ్ళు చెప్పి చూసారు, లాభం లేదు. పట్టిన పట్టు వదల లేదు.

మరో వారంలో పడవ పని పూర్తయింది. రామిగాడు ఆనందంగా ఉక్కిరి బిక్కిరయి పోయాడు. భార్య వంక గర్వంగా చూసాడు. మొదటిసారిగా పడవేసి సాయంత్రానికి బాగానే చేపలు పట్టి తెచ్చాడు. ఊరంతా రామిగాడి విషయమే ఊసులాడు కున్నారు. కూర్మాడు అభినందించాడు. రామిగాడు మొదటి దఫా తెచ్చిన చేపల్ని వాడంతా పంచి పెట్టాడు. అప్పటికి నెల రోజులుగా లేని సేపల పులుసు వారి నాలుకల మీద జిమ్మ గట్టి నర్తించింది.

రామిగాడు నాలుగు రోజుల్లో కొత్త పడవకి డబ్బులు కట్టేసాడు. పైగా ఇద్దరి ముగ్గురికి డబ్బులు సర్దాడు. రామిగాడ్ని భార్య మెచ్చుకుంది. రామిగాడ్ని చూసి ఒకరిద్దరు పాత పడవల మరమ్మత్తు చేపట్టారు.

ఎప్పటి లాగే రామిగాడు తృప్తిగా పడవేసాడు. వాతావరణం కూడా ప్రశాంతంగా ఉంది. ఆటు పోటులు ఎక్కువగా లేవు. చేపలు సముద్రం లోపలకి పోయేకొలదీ బాగా పడుతున్నాయి. తెచ్చిన బుట్టలు నిండిపోయాయి. రామిగాడు మనసు మయారమే అయింది. పెళ్ళానికి చీర కొనాలనుకున్నాడు. పిల్లలకి పండుగొస్తుంది. బట్టలు తీయాలను కున్నాడు. ఎన్నో ఊహలు ఉవ్వెత్తున లెగుస్తుంటే పడవ లోతుకు పోయినట్లుగా, దిగబడి పోతున్నట్లుగా అలస్యంగా గ్రహించాడు.

రామిగాడికి భయంతో నోట మాట రాలేదు. 'అమ్మా' అని భయంతో వేసిన కేక భస్మీపటలమే అయింది. పడవ మునిగి పోయింది. బుట్టలోని చేపలు ఆనందంగా బయట పడ్డాయి. స్వేచ్ఛగా పరుగులు తీసాయి. వల తేలిపోయింది. కొద్ది క్షణాల్లోనే రామిగాడు బలంగా నీటిపైకి వచ్చి ఈదుతూ తేలియాడాడు. కళ్ళముందు ఆశ కుప్ప కూలి పోతుంటే కన్నీళ్ళు కక్కుకున్నాడు.

ఇంతలో పడవ చెక్కముక్కలు రెండు తేలాయి. దాన్ని అందుకో బోయాడు. నీటి వాటానికి అది పరుగు తీస్తుంటి బలంగా ఈదుతూ ఓ చెక్క బల్లని అందుకున్నాడు. దానితో ఒడ్డు చేరాలన్న ఆశ ఎంతో సేపు ఫలించలేదు.

కారణం ఆ చెక్క బల్ల బాగా ముసిరిపోయి

# తుఫాన్ వెలిసింది

ఉండడం. అందువల్ల నీట్లో నానడం చేత బరువు పడ్డ వెంటనే మునిగిపోతూ ముక్కలు ముక్కలుగా రేగి పోయింది. ఆ ముసిరిపోవడం వల్లే పడవ మునిగి పోయిందని రామిగాడు గ్రహించాడు. అంతే ఇంక ఒక్క క్షణం వృథా చెయ్యకుండా శక్తి నంతటినీ కూడదీసుకొని ఈదటం మొదలు పెట్టాడు. కాని దిక్కులు తెలియడం లేదు. మొండి ధైర్యంతో అలా చాలా సేపు ఈదాడు.

అప్పటికే చీకట్లు ముసురుకోవటం వల్ల, అలసిపోయిన శరీరం నీరసంతో సహకరించక పోవడం వల్ల ఈదటం రామిగాడికి చాలా కష్టమయ్యింది. అయినా ప్రయత్నిస్తున్నాడు. కాని ఆ ప్రయత్నం వృథా అయింది. కళ్ళు తిరిగి పోయాయి. శక్తి చాలలేదు. దాంతో నీళ్ళు తాగేసాడు. ఈదలేక పోయాడు. అంతే.... ఆక్షణంలో గంగ తల్లి తనలోకి ఇముడ్చుకుంది.

రోజంతా రాకపోయే సరికి రామిగాడి భార్య లబోదిబో మంది. పిల్లలు తల్లిని చూచి ఏడ్చారు. ధైర్యం చెప్పిన వాళ్ళు కూడా రామిగాడు కోసం లోలోపల భయపడ్డారు. పడవేసుకు వెళదామంటే ఇంకా రాలేదన్నారు ఆ ప్రెసిడెంటు వాళ్ళు.

రెండ్రోజులు.... మూడ్రోజులు గడచినై.

చేపలు తినేసి గుర్తు పట్టలేని ఉబ్బిపోయిన శవం రెండూర్లవతల ఒడ్డు చేరిందని తెలిసి వెళ్ళి చూసారు. కాని రామిగాడు కాదని వదిలేసారు. అయితే... అవతల రెండ్రోజులు పోయాక పడవ చెక్క ముక్కలూ, వలా తనలోనే దాచుకోకుండా సముద్రం రామిగాడి ఆధారాలని' వాటిని సాక్ష్యంగా చూపింది. అప్పుడంతా గొల్లు మన్నారు.

రామిగాడి భార్య పిచ్చిదానిలా సముద్రపు ఒడ్డున కూర్చొని భర్త కోసం ఎదురు చూస్తూనే ఉంది.

మళ్ళీ పరామర్శించి వెళ్ళిపోయారా అధికార్లు.... పెత్తందార్లు, అజాగ్రత్త వల్లే జరిగిందని' చెప్పి మరీ వెళ్ళారు.

కాలం కరుగుతూనే ఉంది రోజులు గడుస్తూనే ఉన్నాయి.

అప్పటికి మరో రెండు నెలలు పోయాక పడవలు పంచిపెట్టారు. జాలరిపేటంతా ఆనందం నిండిపోయింది.

"అయితే మీ రిచ్చిన డబ్బు సరిపోలేదు మరో వందేసి పట్టుకురండి" అని ప్రెసిడెంటు, విలేజసిస్టెంటు, వీడీవో చెప్పారు. ఆనందంలో అలాగే అంటూ తలలాడించారా జాలర్లంతా. కాని జలగల్లా తమ రక్తాన్ని పీల్చుకు తింటున్నారని వారు గ్రహించలేదు. గ్రహించిన ఒకరిద్దరు అన్నా గూడెపు ముసలి పెద్దలు వాళ్ళను ముందుకు కదలనివ్వ లేదు సరికదా, మాట విప్పనివ్వ లేదు. భగవంతుడే ఉన్నాడని అన్నారు.

మంచిరోజు చూసుకొని పడవలేసారు.

రెండ్రోజులు గడిచిందో లేదో వాతావరణం మారిపోయింది. ప్రకృతి పురి విప్పినట్లుంది. గాలీ వాన చిన్నగానే మొదలయ్యాయి.

అంతలోనే ఆకాశవాణి 'తుఫాన్' అని ప్రకటించింది. జాలర్లను సముద్రము మీదికి పోరాదని హెచ్చరించింది. బంగాళాఖాతంలో వాయుగుండ మేర్పడింది. దాంతో చిన్నగా ప్రారంభమైన గాలి 'ఈదురు గాలి'లా మారింది. వర్షం కూడా పెద్దదయింది. రెండు మూడు పూరిపాకలు అప్పటికప్పుడే నేలమట్టమయి పోయాయి. కొన్ని ఇళ్ళకు పై కప్పులు ఎగిరిపోయాయి. .

అరచేతిలో గుండెల్ని పెట్టుకొని– పిల్లా పాపల్ని దగ్గరకు తీసుకొని ఆకాశం వంక చూస్తున్నారా జాలర్లు. పరిస్థితి తగినట్లుగాలేదు. అప్పుడే ఓ గోడకూలి దానిక్రింద ముసలి దంపతులుండిపోయారు. అది గమనించి పొరుగునే ఉన్న సింగన్నతో పాటు కూర్మాడు మరికొంతమంది వచ్చి మట్టి పెళ్ళలని తొలగించారు. కాని అప్పటికే ఆ దంపతులిద్దరూ కన్నుమూసారు. గాలి మనుషుల్ని తోసేస్తుంటే నిలబడలేక ఇళ్ళలోకి వెళ్ళి నిల్చొని పరిస్థితిని గమనించుతున్నారు. పసిపిల్లలు భయంతో తల్లి పొత్తిళ్ళలోనే ఒదిగిపోతూ ఏడుస్తూనే ఉన్నారు.

అందరి దృష్టి ఎదురుగా ఉన్న దృశ్యం చూసి స్తంభించిపోయింది!

ప్రెసిడెంటు, విలేజసిస్టెంటు, విడీవో వర్షంలో తడిసిపోయివచ్చి ఇళ్ళముందర నిల్చున్నారు వాళ్ళలోపలికి రాకుండా ఆ సమయంలో తమగుడిసెకు రావడం నమ్మశక్యంగాలేదు.

"మీరందరూ ప్రెసిడెంటుగారి ఇంటికి పదండి. అదిగో జీపుఎక్కండి. తుఫాన్ ఎక్కువయేటట్లు ఉంది. పరిస్థితి బావోలేదు. పిల్లలతోటి ఇక్కడ ఎలా ఉంటారు." అరుస్తున్నాడు విలేజసిస్టెంటు. వాతావరణం గందరగోళంగా ఉండి అతడి మాటలు చిన్నగానే వినిపిస్తున్నాయి.

"రండి... రండి" ఏడుపుతో కూడుకుపోయి ఉన్న గొంతుతో పొడి పొడిగా అన్నాడు ప్రెసిడెంటు. వీడీవో పరిస్థితి అలానే ఉంది.

ఆ దృశ్యం చూసిన జాలర్లకి తుఫాన్ వెలిసి పోయినట్లనిపించింది. వారికి పరిస్థితి ఏమిటో అర్థం కాలేదు.

"మాకిది అలవాటే... ఈ నాడు క్రొత్త కాదు. పుట్టినప్పుండీ ఇలాటివి ఎన్నో చూసినాం. భరాయించినాం. మీకే వర్షంలో ఉంటే జలుబు, జొరం గట్రాసేస్తాది. బేగి ఇంటి కెళ్ళిపొండి" సింగడు దాపరికం లేకుండా అనేసాడు.

"అవేం మాటలురా సింగా, మీర్రండి లోపలికి" కూర్మాడు అన్నాడు. కూర్మాడి మాటలతో వాళ్లంతా గుడిసెలోపలికి వచ్చారు. ఇరుగు పొరుగు దగ్గరకొచ్చి గుమిగూడారు.

కొన్ని క్షణాల నిశ్శబ్దం పరచుకోక ముందే "హు... చెప్పండి... ఆలశ్యమయితే మనకే ప్రమాదం చెప్పేయండి. నాన్పుడు మాటలెందుకు" విలేజసిస్టెంటు ప్రెసిడెంటుని కుదిపేశాడు.

"మ... మ...రేమో... మన ప్రెసిడెంటుగారబ్బాయి సుందరంబాబు... అదే విడీవో గారి మేనల్లుడు ఆయన సెలవులకు పట్నంనుండి వచ్చినారు గదా..." అంటూ గుటకేస్తుంటే విలేజసిస్టెంటు అందుకున్నాడు.

"కాలేజీ కుర్రాడుకదా, పడవమీద వెళ్లాలని సరదాకొద్ది వాతావరణం బాగున్నప్పుడు తెల్లవారే వెళ్లాడు సముద్రంలోకి. అయితే వాతావరణం ఇంతలోనే మారిపోయింది. ఇంకారాలేదు. భయంగా ఉంది."

విలేజసిస్టెంటు మాట విన్నవారికి పరిస్థితి అర్థమయింది.

"ఇంతవరకు ఏం చేసారు?" కూర్మాడు అడిగాడు.

[illegible]



# గర్భస్థ శిశువులో జన్యు లోపాలను కనిపెట్టే రక్తపరీక్ష

గర్భస్థ శిశువుకు జన్యు సంబంధమైన లోపాలేమైనా వున్నాయేమో తెలుసుకునేందుకు దోహదం చేసే ఒక సునాయాసమైన రక్త పరీక్షా ప్రక్రియను అమెరికన్ పరిశోధకులు కనుగొన్నారు. ఈ రక్త పరీక్షను గర్భవతులకు జరుపుతారు.

మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ యూనివర్శిటీ వైద్య బృందం 'ప్లసెంటా' నుంచి 'లీక్' అయ్యే అపరి పక్వమైన ఎర్ర రక్త కణాలను వేరు చేశారు. ఇట్టి కణాలు పిండానికి సంబంధించిన జన్యు పరమైన సమాచారమంతటినీ కలిగి వుంటాయని వారు తెలిపారు.

కాగా, ఆస్పత్రులలో ఈ ప్రక్రియను వినియోగించడానికి ముందు దీని పైన ఇంకా మరికొన్ని పరిశోధనలు జరుగవలసి వున్నదని పరిశోధకులు పేర్కొన్నారు.

గర్భస్థ శిశువు లకు సంబంధించిన జన్యు లోపాలను కనుగొనేందుకై ఇప్పుడు వినియోగిస్తున్న 'ఇన్వాజివ్ మెథడ్స్' వల్ల ఇన్‌ఫెక్షన్, లేదా గర్భస్రావం జరిగే అవకాశాలు స్వల్పంగా వుంటాయని, ఈ నూతన రక్త పరీక్షా ప్రక్రియ వల్ల ఇట్టి ప్రమాదం ఏ మాత్రం వుండదని పరిశోధకులు చెప్పారు.

హెచ్చరించి వెళ్ళాడట. ఇంతవరకూ రాలేదని ఇప్పుడు విషయం చెప్పాడు. చెప్పగానే మే దగ్గరకు పరుగెత్తుకొచ్చాం "కళ్ళ నీళ్ళ పర్యంతరం చెప్పాడు ఆ కుర్రాడి మేనమామయిన వీడివో. ప్రెసిడెంటు కయితే కళ్ళంట నీళ్ళేగానీ, నోటంట మాట రావటం లేదు.

పంచె బిగించి బయలదేరబోయాడు కూర్మాడు. కాని భార్య అడ్డం పడింది "ఏది నీవు సేత్తున్న పని. నేనేమయిపోవాలి..." పూడుకుపోయింది గొంతు. "ఒరే..." ఏదో చెప్పబోయాడు సింగన్న.

"నాటి మనిషి ఏటయినాడో తెల్దు. వాడిపేణం కాపాడ్డానికెళ్తున్నాను. ఏ గంగతల్లి నాకు అడ్డురాదే. భయం దేనికి... నేను మంచి పని సెయ్యడానికెళ్తున్నాను..." అంటూ కొయ్యకున్న తాడు తీసుకొని భుజాన తగిలించి పరుగు తీసాడు. అతని వెనకాలే ప్రెసిడెంటు వంది మాగదులు కూడా.

కూర్మాడు ఒడ్డు చేరుకొని పడవను నీళ్ళల్లోకి బలంగా తోసే ప్రయత్నం చేస్తుంటే మిగతా వాళ్ళంతా సాయపడ్డారు. ఇంతలో గాలి తిరిగింది. అప్పుడు పడవ సులువుగా సముద్రంలోకి వెళ్ళిపోయింది. కనుచూపు మేరవరకు చెయ్యి ఊపి అలా ఆ వాతావరణంలోనే అంతా నిల్చున్నారు.

కూర్మాడి కళ్ళు ఆత్రంగా చుట్టూ వెదుకులాడుతున్నాయి. చేతులు తెడ్డుని బలంగా ఊపుతున్నాయి. వర్షం గాలికి ఎగసే కెరటాలకి ఒడుపుగా పడవని నడుపుతున్నా అది కష్టసాధ్యమే అవుతోంది. అయినా చేపట్టిన లక్ష్యం కోసం పట్టుదల పెరుగుతూనే ఉంది. అంతలో వెనుదిరిగి చూసాడు తను. అందుకు సాక్ష్యంగా నలుదిక్కులా నీరే తప్ప మరేమీ కన్పించడంలేదు. ఇంతలో గుండె బరువెక్కింది. చిన్నగా మనసు మూలలో భయం ప్రారంభమయింది.

అప్పుడు సరిగ్గా చిన్న మూలుగు లాంటి కేక వినిపించింది. పరికించి చూసాడు. "ఎవరు..., సుందరం బాబూ" గట్టిగా అరిచాడు కూర్మాడు.

## తుఫాన్ వెలిసింది

"నేను సుందరాన్నే" వినిపించిన గొంతును బట్టి ఆ ధ్వని వేపు పడవ తిప్పాడు. వర్షం తగ్గుతోంది. గాలి చల్లబడింది. కూర్మాడి మనసు కుదుటపడింది. కెరటాలు మాత్రం ఉవ్వెత్తున లేస్తున్నాయి. తుఫాన్ వెలసి పోలేనందుకు నిదర్శనంగా నలుదిక్కులు చీకటి కాటుకను దిద్దుకుంటున్నాయి.

ఎదురుగా సుందరం పడవ మీద ఉన్నాడు. కాని ఆ పడవ అప్పటికే రెండుగా విడిపోవటానికి సిద్ధంగా ఉంది. నీళ్ళు అందులోకి సన్నగా ప్రవహిస్తున్నాయి.

కూర్మాడు తన పడవని సుందరం పడవకు చేరువగా తీసుకెళ్ళాడు. తన పడవలోని బల్ల చెక్కను సుందరం పడవలో ఓ చివరను పెట్టి - తన పడవలోనికి వచ్చేందుకు మరో చివరను తన దగ్గర పెట్టి పట్టుకున్నాడు. మధ్య నిచ్చెనలా ఉండి బల్ల చెక్క గాలి ఊపుకు కదలాడుతోంది.

"దీనిపైనుండి వచ్చెయ్యి... బేగి..." అన్న కూర్మాడి మాట ప్రకారమే సుందరం బల్లనెక్కి వచ్చేసాడు. కూర్మాడి పడవలోకి వచ్చాడో లేదో సుందరం పడవ మునిగిపోయింది. దాంతో పాటు ఆ బల్ల చెక్క కూడా మునిగిపోయింది. సుందరం ఆప్యాయంగా కూర్మాడిని కౌగిలించుకున్నాడు.

"భయం లేదు పదా" అంటూ తెడ్డు జోరుగా వేసాడు కూర్మాడు. పడవ వేగంగానే ఒడ్డు వేపు ప్రయాణిస్తోంది. మళ్ళీ ఆ చిన్న వర్షం పెద్దదయింది. కుండపోతగా వర్షం కురుస్తుండడంతో పడవలోకి నీళ్ళు చేరాయి. దానికి తోడు పెద్ద కెరటానికి కొన్ని నీళ్ళు పడవలోకి వచ్చిపడ్డాయి. "ఆ నీళ్ళు తోడెయ్" కూర్మాడు అరుస్తూనే దోసిళ్ళతో నీటిని పడవలో నుండి పైకి విసిరేస్తున్నాడు. తెడ్డు వేయడం ఆపేయటంతో గాలి వేసిన దిశ వేపుగా పడవ కొట్టుకుపోతోంది. ఆ గాలి ఒడ్డు వేపు వేయడంతో గట్టిగా ఊపిరి పీల్చుకొని నీరు పైకి చల్లటంలో నిమగ్నమయిపోయారు. ఇంతలో ఓ పెద్ద కెరటానికి పడవ తలక్రిందులయింది.

కూర్మాడు. సుందరం ఈదుతూ పైకి తేలారు. పడవలో నున్న దుంగ (తెప్ప) తేలుతూ కనిపించింది. సుందరం దాన్ని అందుకుని దాని మీద పడుకున్నాడు. పడుకొని ఈదడం ప్రారంభించాడు. కూర్మాడు కూడా ఆ దుంగనే ఆసరా చేసుకోబోగా ఇద్దరి బరువుకీ అది కాస్త మునిగిపోబోవటంతో వదిలేసాడు. "నీవు పదా... నేను వస్తా..." కూర్మాడు మాట విని సుందరం సేద తీరుతూ ఈదులాడుతూ ఒడ్డు వేపు వెళుతుంటే కూర్మాడు అలసిపోయి వెనుకబడిపోయాడు.

సుందరం చీకటి పడే వేళకి ఒడ్డు చేరుకున్నాడు. తండ్రీ మామ అంతా ఎంతో సంతోషించారు. అలసిపోయిన సుందరానికి ఇంటికి తీసుకుపోయే ఏర్పాట్లు చేస్తుంటే 'ఉన్న ఒక్క దుంగ మీద నేను వచ్చాను... నన్ను పొమ్మన్నాడు. తాను ఈదుకుంటూ వస్తున్నాడు' చెప్పాడు సుందరం.

చెమర్చిన కళ్ళతో ప్రెసిడెంటు. వీడివో, అసిస్టెంట్ ఎదురు చూసారు. కాని కూర్మాడి జాడలేదు. ఆ రాత్రి కూడా గడిచింది.

తెలతెలకున అవుతుంటే ఒకపెద్ద కెరటంతో ఒడ్డు మీద కొచ్చాడు కూర్మాడు. మినుకు మినుకు మన్న దీపంలా ఉందతడి పరిస్థితి. వెంటనే అతడిని జీపెక్కించారు. "పెద్దాసుపత్రికి పోనీ, ఎంత డబ్బు ఖర్చయినా ఫరవాలేదు" ప్రెసిడెంట్ అలసిన గొంతుతో ఆజ్ఞాపించాడు.

జీపులో కూర్మాడిని తీసుకుపోతున్నారు!

జాలరిపేటంతా రోదిస్తోంది!

డబ్బు తీసుకొని రావడానికి ప్రెసిడెంట్ అసిస్టెంట్, వీడీఓ. బయలుదేరారు ఇంటి వేపు 'ఎలా అయినా రక్షించుకోవాలి' అనే భావన వారి గుండెల నిండా ఉంది.

ఇప్పుడు తుఫాన్ వెలిసిపోయింది!!